క్లుప్తంగా

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

తెనాలిఅర్బన్: ఆర్టీసీ అధికారుల నిరంకుశ వైఖరిని నిరసిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఐదో రోజుకు చేరాయి. దీక్షల్లో సి.బాబూరావు, ఆర్.నాగమణి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్వీపీ బాబు, ఎస్.సుధాకర్, జె.వేణుగోపాల్, చిట్టిబాబు, వి.పాపారావు, నరసయ్య పాల్గొన్నారు.

సీనియర్ దైవజనులకు ఎమ్మెల్యే పరామర్శ

తెనాలిరూరల్: పట్టణానికి చెందిన క్రిస్టియన్ మ్యారేజ్ రిజిస్ట్రార్, సీనియర్ దైవజనులు రెవ ఎస్.ఇమ్మానిమేల్ దాస్‌ను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆదివారం పరామర్శించారు. దాస్ భార్య విమలాదాస్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఐతానగర్ ప్యాడిసన్‌పేటలోని స్వగృహం వద్ద ఉంచిన ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి నివాళులర్పించారు. డీఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్‌గా, డబ్ల్యూఎంఈ సంస్థ ఏరియా డైరెక్టర్‌గా ఇమ్మానియేల్‌దాస్ దంపతులు అందించిన సేవలను గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో తెనాలి పాస్టర్స్ అండ్ గాస్పెల్‌వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ పినపాటి జాన్ పాల్, బిషప్ కె.సుధీర్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అత్తోట నాగవేణి ఉన్నారు.

ఫిజియోథెరపీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



తెనాలి: ది తెనాలి ఫిజియోథెరపి అసోసియేషన్ తొలి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక గౌతమ్ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం రాత్రి నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో తొలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంభం వెంకటకుమార్, ఉపాధ్యక్షురాలిగా ఆరాధ్యుల కృష్ణవేణి, కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా విజయసాగర్, కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కె.అనిల్‌కుమార్ హాజరయ్యారు. సభలో డాక్టర్ ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ ఫిజియోథెరపి అసోసియేషన్ ప్రారంభింటం శుభపరిణామంగా చెప్పారు. ఫిజియోథెరపి సేవలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. క్వాలిఫైడ్ వైద్యులతోనే ఫిజియోథెరపి సేవలను అందుకోవాలని నూతన అధ్యక్షుడు వెంకటకుమార్ కోరారు. ఫిజియోథెరపిస్టులు సందీప్, డాక్టర్ రవికాంత్, డాక్టర్ శరత్‌బిందు పాల్గొన్నారు.

దేశమాంబకు ప్రత్యేక పూజలు

మంచాల(చేబ్రోలు): మంచాల గ్రామంలోని గ్రామ దేవత దేశమాంబ అమ్మవారికి శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రావణ మాసంలో అమ్మవారికి జరిగే ఉత్సవాల్లో మొదటి ఆదివారం జరిగిన పూజల కోసం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు అమ్మవారికి వివిధ అభిషేకాలు, విశేష కార్యక్రమాలు నిర్వహించారు. దేశమాంబ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చిదిద్దారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సాదియా ఆల్మాస్ ప్రతిభ



మంగళగిరి: షార్జా యూఏఈ వేదికగా జరిగిన ఫస్ట్ ఏషియన్ యూనివర్సిటీస్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంగళగిరికి చెందిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి షేక్ సాదియా ఆల్మాస్ నాలుగు బంగారు పతకాలతో పాటు స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకున్నట్లు కోచ్ ఎస్కే సంధానీ ఆదివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ ఘనత సాధించిన మొట్టమొదటి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి షేక్ సాదియా అని పేర్కొన్నారు. ఆమె కేఎల్ యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతోందని చెప్పారు. ఈ సందర్భంగా సాదియా ఆల్మాస్‌కు సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి సకల కోటేశ్వరరావు, ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం ప్రభాకర్, కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, నేషనల్ పవర్ లిఫ్టర్ బి. ప్రసాద్, మంగళగిరి లిఫ్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొమ్మాకుల విజయ భాస్కరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఎన్జీవో మహా సభల్ని జయప్రదం చేయండి

మంగళగిరి: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు ఉద్యోగులంతా హాజరై జయప్రదం చేయాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, బాలనాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నాగబ్రహ్మం ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాసభల్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ఇందుకోసం సబంధిత శాఖ అధికారుల నుంచి ఇప్పటికే అనుమతి కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

వార్డు ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జయభేరి


నిమ్మగడ్డ సతీష్, ఏకగ్రీవం, నిమ్మగడ్డ వారిపాలెం


చల్లా వెంకటరెడ్డి, ఏకగ్రీవం చల్లావారిపాలెం


పాత్తూరివిక్టోరియా, ఏకగ్రీవం, ఓబుల నాయుడుపాలెం


గొల్లమూడి రవిచంద్ర,ఏకగ్రీవం, బీకెపాలెం


గంగుల హనుమకుమార్, ఏకగ్రీవం, వరగాని


తవనం అన్నమ్మ, ఏకగ్రీవం, జీజీపాలెం


గూడూరి వీరయ్య చౌదరి, ఏకగ్రీవం వరగాని

- ప్రత్తిపాడు వార్డు ఉప ఎన్నికల్లో 13 స్థానాలకు 8 వార్డులు వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల కైవసం
- వైఎస్సార్‌సీపీకి 62 శాతం స్థానాలు
- టీడీపీకి 38 శాతం స్థానాలే..


కుమ్మరి ఆనంద్‌కుమార్, ఏకగ్రీవం, మేడావారిపాలెం


మామిడి సుస్మిత, మునిపల్లె, పొన్నూరు


బొనిగల మాణిక్యం, దొప్పలపూడి


ఉలిసి నాగేంద్రం, మాచవరం


మొగిలిపాలెం రాంబాబు, శలపాడు


కఠివరపు మీనా, తోట్లపాలెం

ప్రత్తిపాడు: పంచాయతీ వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు జయభేరి మోగించారు. 13 స్థానాల్లో ఏకంగా 8 స్థానాలు కైవసం చేసుకుని వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించగా, టీడీపీ మద్దతుదారులు 38 శాతం స్థానాలు మాత్రమే దక్కించుకుని చతికిలబడింది.

13 వార్డులకు నోటిఫికేషన్..

నియోజకవర్గంలోని ప్రత్తిపాడు మండలం మేడావారిపాలెం పంచాయతీలో 2, పాతమల్లాయపాలెంలో 10, నడింపాలెంలో 10, నిమ్మగడ్డవారిపాలెంలో 4, పెదగొట్టిపాడులో 2, కాకుమాను మండలం బీకెపాలెంలో 8, పెదనందిపాడు మండలం గొరిజవోలుగుంటపాలెంలో 8, రావిపాడులో 8, అబ్బినేనిగుంటపాలెంలో 4, వరగానిలో 4, 8 వార్డులకు, గుంటూరురూరల్ మండలం చల్లావారిపాలెంలో 5వ వార్డుకు, ఓబులనాయుడుపాలెంలో 8వ వార్డుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది.

8 వార్డుల్లో వైసీపీ జయకేతనం..

వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన నిమ్మగడ్డ సతీష్ (నిమ్మగడ్డవారిపాలెం 4వ వార్డు)లో, కుమ్మరి ఆనంద్‌కుమార్ (మేడావారిపాలెం 2వ వార్డు), చల్లా వెంకటరెడ్డి (చల్లావారిపాలెం 5వ వార్డు), పాత్తూరి విక్టోరియా (ఓబులనాయుడుపాలెం 8వ వార్డు), గొల్లమూడి రవిచంద్ర (బీకెపాలెం 8వ వార్డు), గంగుల హనుమకుమార్ (వరగాని 4వ వార్డు), తవనం అన్నమ్మ (జీజీపాలెం 8వ వార్డు)కు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా వరగాని 8వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారు గూడూరి వీరయ్య చౌదరి గెలుపొందారు. టీడీపీ మద్దతుదారులు కేవలం ఐదు స్థానాల్లో మాత్రమే గెలుపొందారు.

టీడీపీ గెలిచిన ఆ రెండు స్థానాల్లోనూ..

- ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో 10వ వార్డు, పాతమల్లాయపాలెంలో 10వ వార్డు గతంలోనూ టీడీపీవే. ఆ వార్డుల వార్డు సభ్యులు ఆకస్మికంగా మృతి చెందడంతో, ఇప్పుడు వారి బంధువులే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో వైఎస్సార్ సీపీ నాయకులు సానుభూతితో అక్కడ వైఎస్సార్ సీపీ నుంచి మద్దతుదారులను పోటీకి దింపలేదు.
- కాగా గొట్టిపాడు–2వార్డు సభ్యురాలు భర్త కూడా మరణించడంతో ఆమె రాజీనామా చేసింది. దీంతో అక్కడ కూడా వైసీపీ తమ మద్దతుదారులను ఎన్నికల్లో పోటీకి దింపలేదు. దీంతో టీడీపీ అభ్యర్థులే ఒకరు టీడీపీ మద్దతు దారుగా, మరొకరు టీడీపీ రెబల్‌గా పోటీ చేశారు.

పొన్నూరులో మూడు ఏకగ్రీవం

చేబ్రోలు: పొన్నూరు మండలంలో ముగ్గురు వైఎస్సార్ సీపీ మద్దతుదారులు ముగ్గురు వార్డు మెంబర్లుగా ఏకగ్రీవమయ్యారు. టీడీపీ మద్దతుదారులు ఇద్దరు ఏకగ్రీవం అయ్యారు. పొన్నూరు రూరల్ పరిధిలోని మాచవరం–1వ వార్డుకు ఉలిసి నాగేంద్రం. దొప్పలపూడిలో బొనిగల మాణిక్యం, మునిపల్లెలో మామిడి సుస్మిత వైఎస్సార్ సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మునిపల్లెలో టీడీపీ మద్దతుదారు ప్రియదర్శిని, జడవల్లి–5వ వార్డుకు పిల్లి జ్ఞాన సుందరి ఏకగ్రీవమయ్యారు.

చేబ్రోలులో వైఎస్సార్ సీపీ పైచేయి..

చేబ్రోలు: చేబ్రోలు మండలంలోని పంచాయతీ వార్డు మెంబర్ల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించారు. మండలంలో మొత్తం మూడు వార్డు మెంబర్ల ఉప ఎన్నికల్లో రెండు వైఎస్సార్ సీపీ మద్దతుదారులు, ఒకటి జనసేన మద్దతుదారుడు గెలుపొందారు. తోట్లపాలెం–1వ వార్డులో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కఠివరపు మీనా 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శలపాడు –1 వార్డులో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుగా ఉన్న మొగిలిపాలెం రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుండవరం–3 వార్డు జరిగిన ఉప ఎన్నికలో జనసేన మద్దతుదారు గుంటూరు శివకుమార్ విజయం సాధించారు.

ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయ కేతనం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

గుంటూరు రూరల్: నియోజకవర్గంలోని పంచాయతీ వార్డులకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయదుందుభి మోగించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 13 వార్డులకు ఉప ఎన్నికలు జరగగా వైఎస్సార్ సీపీ మద్దతు దారులు 8 స్థానాల్లో విజయకేతనం ఎగురవేశారన్నారు. వాటిలో 7 వార్డుల్లో ఏకగ్రీవమని తెలిపారు. 5 స్థానాల్లో టీడీపీ స్వల్ప మెజారిటీతో గెలుపొందిందన్నారు. జనసేన జాడ కూడా లేకుండా బోర్లా పడిందని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు గెలిచిన వార్డు కూడా ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కై వశం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం టీడీపీ గెలిచిందని చెప్పుకుంటున్న 5 వార్డులు గతంలో టీడీపీ మద్దతుదారులు గెలిచినవేనని తెలిపారు. విపక్షాల నుంచి ఒక వార్డును వైఎస్సార్ సీపీ గెలుచుకుందని చెప్పారు. ఉప ఎన్నికల్లో జరిగిన వార్డుల్లో వైఎస్సార్‌సీపీకి 62 శాతం ఓట్లుతో ప్రజాదరణ పొందిందని టీడీపీ 38 శాతం ఓట్లతో మరింత దిగజారిందని ఎమ్మెల్యే సుచరిత చెప్పారు. ప్రజలు వైఎస్సార్‌సీపీకి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపి బ్రహ్మరథం పట్టారని ఆమె వెల్లడించారు. జగనన్న నాయకత్వంలో అమలవుతున్న సమర్థవంతమైన పాలన, పారదర్శకత, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారన్నారు. అదేవిధంగా రాబోవు కాలంలో వైఎస్సార్‌సీపీకి మరింత బలవంతంగా తిరుగులేని శక్తిగా అత్యధిక మెజారిటీలతో తిరిగి మరోసారి అధికారంలోకి వస్తుందనేందుకు ఈ ఉప ఎన్నికలు ఉదాహరణగా నిలవనున్నాయని తెలిపారు.

'విజ్ఞాన్'లో చారిటీ భరతనాట్య ప్రదర్శన


శ్రియ గుత్తాను, కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న చైర్మన్ లావు రత్తయ్య, వీసీ నాగభూషణ్

చేబ్రోలు: మండలంలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం చారిటీ భరతనాట్యం ప్రదర్శన జరిగింది. అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న చాపిన్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రియ గుత్తా నాట్య ప్రదర్శన ఇచ్చింది. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు నిధులను సేకరించాలనే ఉద్దేశంతో ఈ నృత్య ప్రదర్శనను నిర్వహించారు.దీని ద్వారా సేకరించిన నిధులను విజయవాడ గుణదలలోని విజయ మేరీ ఇంటిగ్రేటెడ్ బ్లైండ్ స్కూల్‌కు విరాళంగా అందజేయనున్నారు. చిన్నారి శ్రియ గుత్తా తన 6వ ఏట నుంచే న్యూజెర్సీలోని బాలాదేవి చంద్రశేఖర్ వద్ద భరత నాట్యంలో శిక్షణ పొందుతున్నారు. నృత్యం ద్వారా కథలను, భావోద్వేగాలను తెలియజేయగల సామర్థ్యమే కాకుండా గణితంలోనూ దిట్ట. నృత్యం, గణితంలో ఇతరులకు సాయం చేయడం, ఇతరుల జీవితాలపై సానుకూల ప్రభావం చూపడం ద్వారా తాను ఎంతో సంతోషిస్తానని శ్రియ గుత్తా తెలియజేసింది. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ శ్రియ గుత్తా ప్రయాణం, అంకితభావం, అభిరుచి ఇతర విద్యార్థులకు, ప్రతిభావంతులకు స్ఫూర్తిదాయకమన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే సదుద్దేశంతో నృత్య ప్రదర్శనల ద్వారా ఫండ్ సంపాదించడం గొప్ప పరిణామమన్నారు. అనంతరం శ్రియ గుత్తాను, తల్లిదండ్రులు గుత్తా స్రవంతి, శ్రీగోపికాంత్‌లను ఘనంగా సన్మానించారు. వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్, యూనివర్శిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను సంక్షోభం నుంచి రక్షించాలి


చేనేత నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సంఘం నేతలు

మంగళగిరి: చేనేత పరిశ్రమను సంక్షోభం నుంచి రక్షించి, కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. నగరంలోని చేనేత రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం చేనేత నాయకులు చిమ్మన నాగభూషణం, అందె నరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు చేనేత సంఘ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి చిమ్మన నాగభూషణం, అందె నరసింహారావు అనేక ఉద్యమాలు చేపట్టి తుది శ్వాస వరకు పోరాటం చేశారని కొనియాడారు. చేనేత సంఘాల నాయకులు వారిని ఆదర్శంగా తీసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తూరి మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఎన్. బ్రహ్మేశ్వరరావు, డి. ఈశ్వరరావు, జె. జాన్‌బాబు, ఎ. ప్రభాకర్, జి. వెంకటకృష్ణ, బి. గిరి, ఆర్. అజయ్, జి. వెంకటేశ్వరరావు, ఎ. శ్రీనివాసమూర్తి, సీహెచ్. వెంకటేశ్వరరావు, వి. ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎస్. సుబ్రహ్మణ్యం, బి. నాగేంద్రం, జి. వెంకయ్య పాల్గొన్నారు.

సానుకూల దృక్పథంతోనే జీవితంలో ఉన్నతి


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రియా చౌదరి

తాడేపల్లి రూరల్: సానుకూల దృక్పథంతోనే జీవితంలో ఉన్నతి సాధ్యమని, దాన్ని విద్యార్థులంతా అలవరచుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ప్రియా చౌదరి సూచించారు. వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన మానసిక వికాస తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులంతా చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రత్యేకమైన లక్ష్యాల్ని ఏర్పరచుకుని తల్లిదండ్రులు ఆనందపడేలా జీవితంలో ఎదగాలని చెప్పారు. మహిళా అభివృద్ధి సెల్ కన్వీనర్ డాక్టర్ కె. రూతు రమ్య మాట్లాడుతూ కేఎల్‌యూ చైర్మన్ కోనేరు సత్యనారాయణ, కార్యదర్శి శివ కాంచనలత సహకారంతో విద్యార్థులకు మానసిక వికాసంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ ఎ. జగదీష్, కో– ఆర్డినేటర్ శివగంగ ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, పూర్వ విద్యార్థుల అసిస్టెంట్ డైరెక్టర్, మహిళా అభివృద్ధి సెల్ కో– కన్వీనర్ డాక్టర్ కె.సోని, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఆర్.కె.రామకృష్ణ పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

తాడేపల్లి రూరల్: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్మే వ్యక్తిని, కొనుగోలు చేసే వ్యక్తిని యస్ఐ రమేష్ ఆదివారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. హైదరాబాద్ బండ్లగూడకు చెందిన మహమ్మద్ ఉస్మాన్ పాషా (ఆలీ) బతుకు తెరువు నిమిత్తం మంగళగిరి రూరల్ యర్రబాలెంలో నివాసముంటూ, మంగళగిరి పట్టణ పరిధిలో బేకరీ పని చేస్తున్నాడు. ఇతడికి తాడేపల్లి కొత్తూరుకు చెందిన శివయ్య మద్యం తాగే టప్పుడు పరిచయం అయ్యాడు. తాపీ పని చేసే శివయ్య వద్ద ఇటీవల డబ్బులు లేకపోవడంతో గంజాయికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలోనే ఉస్మాన్ పాషాకు కూడా అలవాటు అయ్యింది. ఇటీవల అతడు యర్రబాలెంలోని స్నేహితుడు యాసిన్ వద్ద ద్విచక్ర వాహనం తీసుకువెళ్లి పాడేరు నుంచి గంజాయి కొనుగోలు చేసి తెచ్చి, శివయ్యకు ఇచ్చాడు. కృష్ణనగర్ శివారు ప్రాంతంలోని శ్మశానం వద్ద శివయ్య అమ్ముతుండగా సీఐ శేషగిరిరావుకు సమాచారం అందింది. ఆయన ఆదేశాల మేరకు అక్కడకు వెళ్లి తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంలో గంజాయితో పాటు శివయ్య దగ్గర చిన్న పొట్లాలు దొరికినట్లు యస్ఐ రమేష్ తెలిపారు. ఉస్మాన్ పాషా వద్ద గంజాయిని అమ్మేందుకు ఉపయోగించే కాటా లభించిందన్నారు. ఇద్దరి వద్దా 1200 గ్రాముల గంజాయి లభించడంతో వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు.

వెంకటేశ్వర యోగి గురూజీకి అభినందనలు


గురూజీని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: నగరానికి చెందిన శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకులు వెంకటేశ్వర యోగి గురూజీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పొందిన సందర్భంగా ఆదివారం నగరంలోని ఐబీఎస్ భవన్ ప్రెస్ క్లబ్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ వెంకటేశ్వర యోగికి పీహెచ్‌డీ రావడం పెద్ద విశేషం కాదని, పద్మశ్రీ రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అవసరమైతే ఇందుకు తన వంతు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని హామీనిచ్చారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ సమాజానికి విలువలు నేర్పిన వ్యక్తిత్వాన్ని భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా వెంకటేశ్వర యోగి జీవిత చరిత్రను సమాజానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సత్కార గ్రహీత వెంకటేశ్వర యోగి గురూజీ మాట్లాడుతూ నేడు ప్రపంచ ప్రజలందరినీ భాషలకు, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ఏకం చేయగలిగినటువంటి ఏకైక విద్య యోగా విద్య మాత్రమే అన్నారు. ఇది తన పీహెచ్‌డీ ద్వారా ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి సమర్పించిన గ్రంథ సారాంశమని వివరించారు. శరీరం ఆరోగ్యంగా, మనస్సు ప్రశాంతంగా, సంఘం శాంతిగా ఉండాలన్నా ఏకైక విద్య యోగా మాత్రమేనని పేర్కొన్నారు. అనంతరం శ్రీవెంకటేశ్వర యోగి గురూజీకి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించి మెమెంటోను బహూకరించారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఉప ప్రధాన యోగాచార్య మంద్రు శ్రీనివాసకుమార్, డాక్టర్ గోలి రామ్మోహనరావు, సీకే జూనియర్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ మంచా విజయ మోహనరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


అశోక్ (ఫైల్)

మంగళగిరి: యర్రబాలెం సినిమా హాల్ సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... యర్రబాలెం వేపచెట్టు సెంటర్‌కు చెందిన దానబోయిన నాగయ్య, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు అశోక్ (30) శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై మంగళగిరి నుంచి ఇంటిరి వస్తున్నాడు. మార్గం మధ్యలోని సినిమా హాల్ సెంటర్‌కు వచ్చే సరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఓ ఇంటి ప్రహరీ గోడను బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం చినకాకాని ఎన్నారై వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం సోమవారం ఉదయం అశోక్ మృతదేహాన్ని మంగళగిరి రూరల్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య , పదేళ్ల కుమారుడు ఉన్నారు.

ఎమ్మెల్యే ఆర్కే సంతాపం

వైఎస్సార్ సీపీ నాయకుడు దానబోయిన నాగయ్య కుమారుడు అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై ఎమ్మెల్యే ఆర్కే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయన నాగయ్యను ఫోన్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కోటేశ్వరరావుకు స్వయం కృషి పురస్కారం


కోటేశ్వరరావును సన్మానిస్తున్న రమణరావు, శివశంకర్ తదితరులు

తెనాలిఅర్బన్: సంప్రదాయ ఎముకల వైద్యుడు విష్ణుమొలకల కోటేశ్వరరావును మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషి పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. ప్రముఖ సినీ హీరో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా వంగవీటి రాధా రంగా స్మారక కాపు యువజన సేవా సమితి వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని ఆదివారం ప్రదానం చేశారు. స్థానిక కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తోటకూర వెంకట రమణరావు, డి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, పొన్నం విజయ్ కుమార్, నాగినేని సురేష్ గోపి, పసుపులేటి రమాకాంత్, గోపిశెట్టి కృష్ణకాంత్, అన్నం రవి, కుందె వెంకట గిరి, గోపాలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేశమాంబకు ప్రత్యేక పూజలు



మంచాల(చేబ్రోలు): మంచాల గ్రామంలోని గ్రామ దేవత దేశమాంబ అమ్మవారికి శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రావణ మాసంలో అమ్మవారికి జరిగే ఉత్సవాల్లో మొదటి ఆదివారం జరిగిన పూజల కోసం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు అమ్మవారికి వివిధ అభిషేకాలు, విశేష కార్యక్రమాలు నిర్వహించారు. దేశమాంబ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో శోభయమానంగా తీర్చిదిద్దారు.

వివాహిత అదృశ్యం

చినకొండ్రుపాడు (ప్రత్తిపాడు): వివాహిత అదృశ్యమైన ఘటనపై ప్రత్తిపాడు పోలిస్ స్టేషనులో కేసు నమోదయ్యింది. ఎస్ఐ డి. రవీంద్రబాబు తెలిపిన ప్రకారం.. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మల్లువాయి గ్రామానికి చెందిన పుల్లా మురళికి పదహారు సంవత్సరాల కిందట సూర్యాపేటకు చెందిన సుజాతతో వివాహమయ్యింది. వీరికి పాప, ఒక బాబు సంతానం. రెండేళ్ల కిందట వీరిద్దరూ పిల్లలతో కలిసి కూలిపనుల నిమిత్తం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం, చినకొండ్రుపాడు గ్రామానికి వలస వచ్చారు. స్థానికంగా ఉన్న వెంకటరాజేష్ కోళ్ళ ఫారంలో పని చేసుకుంటూ, కంపెనీ క్వార్టర్స్‌లోనే నివాసం ఉంటున్నారు. ఈ నెల 5న సుజాత ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించిన భర్త మురళి ఆమెని మందలించాడు. మర్నాడు ఉదయం సుజాత ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయింది. అదే రోజు నుంచి అదే కోళ్ళ ఫారంలో పని చేస్తున్న ఒరిస్సాకు చెందిన వరుణ్ తండి అనే వ్యక్తి కూడా కనిపించకవడంతో పాటు అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుంది. దీంతో వరుణే తన భార్య సుజాతని తీసుకొని వెళ్లి ఉండవచ్చని భర్త పుల్లా మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవీంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జానపద కళలను ప్రోత్సహించాలి



తెనాలి: అంతర్జాతీయ జానపద కళా విర్భావ దినోత్సవాన్ని ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. అభ్యుదయ కళాసమితి, బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ హాలులో నిర్వహించిన సభకు విద్యా కో–ఆర్డినేటర్ సీహెచ్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. కన్వీనర్ బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ, జానపద కళారూపాల ఇష్టాగోష్టి సోమ, మంగళవారాల్లోనూ జరుగుతుందని తెలియజేశారు. జానపద కళలు అంతరించి పోకుండా చూడాలని లక్కరాజు లక్ష్మణరావు సూచించారు. డాక్టర్ పాతూరి సుబ్రహ్మణ్యకవి మాట్లాడుతూ జానపద కళలను ప్రజలు, ప్రభుత్వం ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. 'ఉత్తమ ఉపాధ్యాయుడు' ఎంవీ రఘునాథరావు, హరికథా భాగవతారిణి బెజ్జంకి నాగమణి, వాల్మీకి విజయలక్ష్మి, శారదా చలపతి, జ్యోతి, శివకుమారి, విజయదుర్గ, శ్రీనివాసరావు, యర్రం అప్పారావు మాట్లాడారు.

వెంకటేశ్వర యోగి గురూజీకి అభినందనలు

మంగళగిరి: నగరానికి చెందిన శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకులు వెంకటేశ్వర యోగి గురూజీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పొందిన సందర్భంగా ఆదివారం నగరంలోని ఐబీఎస్ భవన్ ప్రెస్ క్లబ్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ వెంకటేశ్వర యోగికి పీహెచ్‌డీ రావడం పెద్ద విశేషం కాదని, పద్మశ్రీ రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ వెంకటేశ్వర యోగి జీవిత చరిత్రను సమాజానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం శ్రీవెంకటేశ్వర యోగి గురూజీకి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించి మెమెంటోను బహూకరించారు. యోగాచార్య శ్రీనివాసకుమార్, డాక్టర్ గోలి రామ్మోహనరావు, రిటైర్డు ప్రిన్సిపాల్ విజయ మోహనరావు పాల్గొన్నారు.

డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్‌కు ఘన నివాళి

తెనాలిఅర్బన్: ప్రపంచ దోమల దినోత్సవాన్ని స్థానిక కొత్తపేటలోని అసిస్టెంట్ మలేరియా అధికారి కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మలేరియా వ్యాధిని గుర్తించిన బ్రిటీష్ వైద్యులు డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ 1857 ఆగస్టు 20న బ్రిటీష్ వైద్యులు డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ దోమకాటు ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని నిర్ధారించారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం 1902 నోబుల్ బహుమతి అందించినట్లు చెప్పారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్ పాల్గొన్నారు.